



నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

గురువారం 15 మే 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 09

# మేయర్ సురేష్ బాబుపై.. అనర్హత వేటు!

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ
- రెండు వారాలు గడువు కోరిన మేయర్
- పరిగణలోకి తీసుకోని ప్రభుత్వం
- విజిలెన్స్ నివేదిక ఆధారంగానే చర్యలు
- న్యాయస్థానాని ఆశ్రయించనున్న మేయర్

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

కడప నగర మేయర్ సురేష్‌బాబును పదవి నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం సాయంత్రం కడప కార్పొరేషన్‌కు ఈమేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ నుంచి సమాచారం అందినట్లు తెలుస్తోంది. మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించి, కుటుంబ సభ్యులకు కాంట్రాక్టు పనులు అప్పగించిన అంశంలో మేయర్ పై ఫిర్యాదులున్నాయి. దీనిపై విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించిన ప్రభుత్వం రూ.36లక్షల మేర అక్రమాలు జరిగినట్లు నిర్ధారించారు. దీంతో మేయర్ సురేష్‌బాబు నుంచి ప్రభుత్వం వివరణ తీసుకుంది. అయితే మేయర్ వివరణపై సంతృప్తి చెందని ప్రభుత్వం ఆయనపై అనర్హతావేటు వేసింది. మేయర్‌ను పదవి నుంచి తొలగించడం తమ విజయంగా టీడీపీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.

కూటమి ప్రభుత్వం ఏర్పాటైననాటి నుంచి మేయర్ సురేష్‌బాబుకు, కడప ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డికి పొసగడం లేదు. మేయర్ వైసీపీకి చెందిన వారు కావడం, ఎమ్మెల్యే టీడీపీ నుంచి విజయం సాధించడంతో నగరంపై పట్టుకోసం ఇరువురు తీవ్ర స్థాయిలో పోటీ పడ్డారు. అదేవిధంగా కార్పొరేషన్ జనరల్ బాడీ సమావేశాల్లో పోడియంపై ఎమ్మెల్యేకు సీటు వేయలేదనే దుమారం కూడా సాగింది. ఆ క్రమంలో కొంత మంది టీడీపీ కార్యకర్తలు మేయర్ ఇంటిపై చెత్త వేయడం, అభివృద్ధి పేరుతో నగరంలో ...మిగతా 2పేజీలో

## రతాదిరోహుడై... కదిలిన చెన్నకేశవుడు

**భక్తులతోపోటెత్తినవెల్లాలక్షేత్రం**

**రాష్ట్రస్థాయి సీనియర్స్ వృషభరాజముల బండలాగుడు పోటీలు**



రాజుపాళెం, మేజర్‌న్యూస్: వెల్లాల నవాహ్నిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధ వారం ఉభయ దేవిరిలతో శ్రీ చెన్నకేశవ స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది గోవింద నామస్మరణ జయ జయ ద్వానాల మధ్య స్వామి వారి మహారథాన్ని భక్తులు లాగారు ఈ రథోత్సవం వేడుకల్లో జిల్లా నలుమూలల నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాలు పొరుగు ...మిగతా 2పేజీలో

## కమనీయంగా సాగిన.. నిత్య కళ్యాణమూర్తుల బ్రహ్మోత్సవాలు

4లో



# మహానాడు నిర్వహణ.. ఖరారు!



2లో

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

ఊహాగానాలకు తెరదించుతూ టీడీపీ మహానాడు తేదీలు ఖరారయ్యాయి. మహానాడు నిర్వహణపై మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో మంత్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహానాడును ఎప్పుడు నిర్వహించాలనే దానిపై ప్రధానంగా చర్చించారు. ఈనెల 27,28,29 తేదీలలోనే నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో ఎటువంటి మార్పు లేదని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. దీంతో మహానాడు పనులు నేటి నుంచి ఊపందుకోనున్నాయి.

- మంత్రి నారాలోకేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం
- తేదీలు, నిర్వహణపై ఎటువంటి మార్పులేదని స్పష్టీకరణ
- మహానాడు నిర్వహణకు ఆరు ప్రత్యేక కమిటీలు

## రూ.8 కోట్లతో ఎర్రగుంట్ల మున్సిపాలిటీ అభివృద్ధి..




- ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రత్యేక చొరవ
- 71 అభివృద్ధి పనులు గాను సుమారు రూ.10.86 కోట్ల నిధుల మంజూరుకు ప్రతిపాదనలు
- మీడియా సమావేశంలో యర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి

2లో

ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్:

ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో రూ. 8.కోట్లతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి తెలియజేశారు. బుధ వారం తన చాంబర్లో మీడియాతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో ఎర్రగుంట్ల మున్సిపల్ అభివృద్ధి గాను, ఇప్పటి వరకు సుమారు రూ. 8 కోట్ల

## పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

- ట్రాఫిక్ అవాంతరాలు లేకుండా చర్యలు
- ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:


ఈ నెల 27, 28, 29 తేదీలలో జరగనున్న 'మహానాడు' సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని మిని కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పలు అంశాలపై పోలీస్ అధికారులకు దిశానిర్దేశం ...మిగతా 2పేజీలో

# నేడు విద్వాన్ ,ప్రముఖ రచయిత కీ.శే. కట్టా నరసింహులు వర్ధంతి



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరులో విద్వాన్, ప్రముఖ రచయిత కీ.శే. కట్టా నర సింహులు వర్ధంతిని కడప జిల్లా మైదుకూరు పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో కీర్తిశేషులు విద్వాన్, ప్రముఖ రచయిత కట్టా నరసింహులు వర్ధంతిని నేడు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ బుధవారం మీడియాకు తెలిపారు. గురువారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు. సాహితీ మిత్రులు, తెలుగు భాష అభిమానులు, కళాకారులు ,కవులు, రచయితలు, చరిత్రకారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

# కలసపాడు ట్రాన్స్ కో అసిస్టెంట్ ఇంజనీర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకట మహేష్



**కలసపాడు, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల ట్రాన్స్‌కో ఏఈగా విధులు నిర్వహిస్తున్న వెంకట మహేష్ బుదవారం కలసపాడు ఏఈగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కలసపాడు ట్రాన్స్ కో సిబ్బంది మరియు కో లైన్ ఇన్స్పెక్టర్ హరినాథ్, లైన్ మెన్ జనార్ధన్, అసిస్టెంట్ లైన్ మెన్ రవికుమార్, నూతనంగా భాధ్యతలు స్వీకరించిన ఏ.ఈ వెంకట మహేష్ గారిని శాలువా పూలమాల లతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని అన్ని గ్రామాల్లో ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఎల్లప్పుడూ అందుబాటు లో ఉండి, మండల ప్రజలకు సేవలందిస్తా మని,ఆయనపేర్కొన్నారు , ట్రాన్స్ కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



కలసపాడు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా సంజీవ రాయుని పేట వద్ద బుధవారం కలసపాడు మండలం పుల్లారెడ్డి పల్లెకు చెందిన గంగరాజు యాదవ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వ్యక్తగత పనుల నిమిత్తం గిద్దలూరుకు వెళ్లి తిరుగు ప్రయాణంలో వస్తుండగా లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఘటనా స్థలానికి గిద్దలూరు పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దీంతో వారి కుటుంబ సభ్యులు కన్నీరుగా విలపిస్తున్నారు.

# అగ్రికల్చర్ హార్టికల్చర్ మరియు ఉపాధి సిబ్బంది సమావేశం : ఎంపీడీవో



**జమ్మలమడుగు, (మైలవరం) మేజర్‌న్యూస్:** 2025-2026 ఆర్థిక సంవత్సరంగాను హార్టికల్చర్ లబ్ధిదారుల ఎంపిక విషయమై మైలవరం మండలంలోని అగ్రికల్చర్ హార్టికల్చర్, ఉపాధి సిబ్బంది ఎంపీడీవోరామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సమావేశమై అన్ని గ్రామపంచాయతీలలో సచివాల సిబ్బందితో కలిసి ఉపాధి హామీ సిబ్బంది పళ్ళతోటల పెంపకం లబ్దిదారులను ఎంపిక చేయవలసిందిగా ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ 5 ఎకరాలు ఉన్న సన్న చిన్నకారు రైతు కుటుంబానికి ఉపాదిద్వారా, 5 ఎకరాలుపైన ఉన్న రైతు కుటుంభానికి హార్టికల్చర్ డిపార్ట్మెంట్ ద్వారా లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఈఅవకాశమును రైతులు ఉపయోగించుకోవసిందిగా చెప్పారు.రైతులు మీ సచివాలయాలలో అగ్రికల్చర్, హర్టికల్చర్ , ఉపాది ఫ్ ఏ,టీ ఏ నీ కలసి అప్లికేషన్ ఇవ్వవలసిందిగా ఆదేశించారు.ఈ మీటింగ్ నందు ఉపాధిసిబ్బంది, హార్టికల్చర్, అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాత రామాపురం దేవాలయంలో చోరీ



కలసపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పాత రామాపురం గ్రామంలో ఉండే శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నందు రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గుడి తాళాలు పగలగొట్టి హుండీలో ఉన్న 2000 రూపాయల డబ్బులు దొంగలించినట్లు గుడి పూజారి అయిన రాళ్లపల్లె ప్రభు కలసపాడు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు కలసపాడు ఎస్సై ఎల్ తిమోతి దేవాలయము చోరీని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చిన్నారులు మృతిచెందడంపై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు విజయ జ్యోతి దిగ్భ్రాంతి



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : వైఎస్సార్ కడప జిల్లా బ్రహ్మం గారి మఠం మండలం మల్లేపల్లె చెరువులో ఈతకు దిగి ఐదుగురు చిన్నారులు మృతి చెందడంపై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు విజయ జ్యోతి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులు చరణ్(15), పార్థు (12), హర్ష (12), దీక్షిత్ (12), తరుణ్ యాదవ్ (10) వేసవి సెలవులు కావడంతో గ్రామంలోని చెరువు వద్దకు ఈతకు వెళ్ళి మృత్యువాత పడటంపై తీవ్రవిచారం వ్యక్తం చేశారు. ఇటువంటి దుర్ఘటన చోటు చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

## సీఐ, ఎస్ఐ.



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండలంలోని దేవాలయాలు, మసీదులు మరియు చర్చిల యొక్క నిర్వాహకులను బుధవారం పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ కు పిలిచి విగ్రహాలు మరియు హుండీల భద్రత కొరకు ఆయా ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అలాగే ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినప్పుడు వారి ప్రవర్తనలో అనుమానం ఉంటే పోలీసు వారికి తెలపాలని దొంగతనాల పట్ల జాగ్రత్త వహించాలని తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

# సచివాలయాలలో 16 నుంచి గ్రామ సభలు. ఎంపీడీవో రమణారెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఉద్యానవన శాఖల ద్వారా 100% రాయితీతో పండ్ల తోటలు పెంచుకునే రైతులను గుర్తించేందుకు ఈ నెల 16 న పోరుమామిళ్ల మండల పరిధిలోని అన్ని గ్రామ సచివాలయాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమణారెడ్డి బుధవారం పేర్కొన్నారు. ఈ విషయాన్ని పోరుమామిళ్ల మండల పరిషత్ ఆవరణలోని సభా భవనంలో ఉపాధి, ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆసక్తిగల సన్న, చిన్న, పెద్ద కారు రైతులు అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు.


# పంచాయతీ కార్మికులకు అడ్వాన్సుగా రూ. 10 వేలు కార్మికులకు తాత్కాలికంగా ఉపశమనం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వేంపల్లె గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు తన సొంత నిధులను అడ్వాన్సుగా రూ 10 లక్షలు అందజేశారు. పంచాయతీ ఈవో సెలవుపై వెళ్లడంతో గత 5 నెలలుగా పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు జీతాలు చెల్లించకపోవడంతో కార్మికులు పని చేయకుండా వచ్చారు. ఈ నేపథ్యంలో వేంపల్లె గ్రామపంచాయతీకి ఇన్‌ఛార్జ్‌గా ఉన్న పులివెందుల డిఎల్ పిఓ రమాదేవి సర్పంచ్ ఇచ్చిన 10 లక్షలతో పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు ఒక్కొక్కరికి రూ10వేలు చొప్పున 103 మందికి అందజేశారు. దీంతో పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు తాత్కాలిక ఉపశమనం లభించింది. గత పది రోజుల క్రితం విధుల్లోకి చేరిన ఈవో రామసుబ్బారెడ్డి తన సొంత పనుల కోసం సెలవు పై వెళ్లారు. అయితే ఆయన ఈనెల 26వ తేదీన విధుల్లోకి వస్తారని డిఎల్ పిఓ రమాదేవి తెలిపారు. ఈవో వీధుల్లోకి వచ్చిన అనంతరం సర్పంచుకు పది లక్షల రూపాయలు చెల్లిస్తామని తెలిపారు. ఆ తర్వాత సంత మార్కెట్ వేలం ఉంటుందని అన్నారు. అలాగే పంచాయతీకి వచ్చిన ఆదాయంతో ఈ నెల ఆఖరిలో కార్మికులకు మిగిలిన జీతాలను చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అంతవరకు గ్రామపంచాయతీలో పారిశుధ్య మెరుగునకు అందరూ సహకరించాలని కార్మికులకు సూచించారు. కార్మికులకు రూ 10 వేల అడ్వాన్సుగా ఇవ్వడంతో సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# పోటాపోటీగా వెల్లాలలో బండలాగుడు పోటీలు

## కడప జిల్లా వృషభరాజములు ప్రథమ బహుమతి




**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రథోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం రాష్ట్రస్థాయి సీనియర్స్ విభాగంవృషభరాజముల బండలాగుడు పోటీలను నిర్వహించారు ఈపోటీలను మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వర రెడ్డి బ్రహ్మోత్సవాల కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డిలు ప్రారంభించారు పోటాపోటీగా జరిగిన ఈ బండలాగుడు పోటీల్లో వైయస్సార్ కడప జిల్లా చౌటపల్లెకు చెందిన మార్తల చంద్ర ఓబుల్ రెడ్డి వృషభరాజములు ప్రథమ స్థానం లో నిలిచి రూ 1,11,000 వేలు గెలుపొందాయి, రెండవ స్థానంలో బొరెడ్డి కేశవరెడ్డి పెద్దకొటాల సుంకి సురేందర్ రెడ్డి హుజునగర్ వృషభరాజములు రూ75,000 వేలు, మూడవ స్థానంలో నంద్యాల జిల్లా గుంపుర మానుదిన్నె కుందూరు రాం భూపాల్ రెడ్డి వృషభరాజములురూ50,000 వేలు నాలుగవ స్థానంలో వైయస్సార్ కడప జిల్లా, పాత్తురు రూ30,000 వేలు ఐదవ స్థానంలో నంద్యాల జిల్లా ఇసుకపల్లె సిద్దయ్య వృషభరాజములురూ20,000 వేలు గెలుపొందాయి దాతల సహాయంతో పోటీలలో గెలుపొందిన వృషభరాజముల యజమానులకు నగదు బహుమతులు అందజేశారు.

# ఆర్ ఎఫ్ ఆర్టీఐ రాష్ట్ర కార్యదర్శిగా కలువాయి రమణారెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా సీనియర్ జర్నలిస్ట్ కలువాయి రమణారెడ్డిని నీయమించినట్లు ఆర్ ఎఫ్ ఆర్టీఐ వ్యవస్థాపక అధ్యక్షులు పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ అవినీతి రహిత సమాజం కోసం పాటుపడుతుందని, సమాజంలో మార్పు కోసం కృషి చేస్తుందని సమాచార హక్కుచట్టం,లోకాయుక్త, మానవహక్కుల పై అవగాహన కల్పించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ ఎఫ్ ఆర్టీఐ విస్తరణకు కృషి చేయాలని రమణారెడ్డి కి బాధ్యతలు అప్పగించారు. ప్రశ్నించే ధైర్యం,పోరాడే పటిమ కలిగినవారికి రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ స్వాగతం పలుకుతుందని జిల్లా,నియోజకవర్గ, మండలాల కమిటీలు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి నూతన విగ్రహ ప్రతిష్ట

**వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం**
**పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు**



**అట్లూరు, మేజర్‌న్యూస్:** ఆట్లూరు మండలం కుంభగిరి గ్రామపంచాయతీ కడప బద్వేల్ ప్రధాన రహదారి ప్రక్కన నూతనంగా నిర్మించబడిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం బుధవారం వేద పండితులచే మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది ఉదయం నుండి ప్రాంతాకాల పూజ దీక్షా హోమం, ప్రతిష్ట హోమంగా శాంతి ప్రతిష్ట మూల మంత్ర హోమాలు వేద పండితులు నిర్వహించారు అనంతరం ఏడు గంటలకు ఆలయ ధ్వజ ప్రతిష్ట శిఖర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట బింబకలాన్యాసము మహోధనం బలిప్రధానం, పూర్ణాహుతి కుంభాభిషేకం సర్వదర్శనం ఆశీర్వచనం, శ్రేయఃసంపాదనములు అనంతరం అర్చన పూజాభిషేకాలు వేద పండితులు లక్ష్మీనరసయ్య శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారికి నిర్వహించారు అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా వేద పండితులు మంత్రోచారణలు, డప్పు వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణమును నిర్వహించారు కళ్యాణ మహోత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు కళ్యాణ మహోత్సవంలో ఎక్కువగా మహిళలు పాల్గొన్నారు అట్లూరు మండలంలో ఎక్కడా కూడా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం లేకపోవడంతో భక్తులు ఎక్కువగా సందర్శించారు ఆలయం అత్యాధునికంగా నిర్మించడం విశేషం మూడు రోజుల పాటు మధ్యాహ్నం రాత్రి అన్నప్రసాద వితరణ చేశారు భక్తులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అట్లూరు మండల టిడిపి క్రియాశీల నాయకుడు అరవ శ్రీనివాసుల రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి , పోతిరెడ్డి రెడ్డయ్య, పాలకొండు రాజశేఖర్ రెడ్డి, జెసిబి సుబ్బారెడ్డి, జై కృష్ణారెడ్డి, ముని రెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి, నారాయణరెడ్డి పరశురాముడు ఈశ్వరయ్య కోటపాటి పెంచలయ్య తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న కడప డిసిసిబి ఛైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం కుంభగిరి గ్రామ పంచాయతీ మెయిన్ రోడ్‌లో నూతనంగా నిర్మించబడిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని బుధవారం కడప డిసిసిబి ఛైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి సందర్శించారు ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామి వారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద ఆశీర్వచనం తర్వాత అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను ఆయనకు అందజేశారు.


## విద్యార్థుల మృతి బాధాకరం

**విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి.**
**ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి**

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : కడప జిల్లా మల్లెపల్లె వద్ద సరదాగా ఈతకు వెళ్లి చెరువులో మునిగి ఐదు మంది విద్యార్థులు చనిపోవడం బాధాకరమని, వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఎస్టీయు రాష్ట్ర అదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి కోరారు. బుధవారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రమణారెడ్డి మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తు ఉన్న కన్నబిడ్డలను పోగొట్టుకుని శోకసంద్రంలో మునిగిన ఆ కుటుంబాలను ఆదుకునేలా ప్రభుత్వం తక్షణ సాయం ప్రకటించాలన్నారు.ప్రమాదంలో చనిపోయిన చరణ్,పార్థు,హర్ష, దీక్షిత్,తరుణ్ కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ20లక్షలు తక్షణ సాయంగా అందించాలన్నారు. ఆయా కుటుంబాలలోని మిగిలిన పిల్లలను ఉన్నత చదువులు చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలన్నారు. వేసవి శెలవులలో తల్లిదండ్రులు కూడా పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

# కమనీయంగా సాగిన.. నిత్య కళ్యాణమూర్తుల బ్రహ్మోత్సవాలు

**కళ్యాణోత్సవాలను తిలకించి పులకించిన భక్తజనం - గరుడ వాహనంపై స్వామి వార్ల దర్శనం**
**రంగురంగుల విద్యుత్ కాంతులతో శ్రీరామాపురం - బండలాగుడు పోటీలను ప్రారంభించిన - కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ**





**కమలాపురం, మేజర్‌న్యూస్:** వార్షిక బ్రహ్మోత్సవాలలో రోజుకు ఒక వాహన సేవలో శ్రీ మోక్ష నారాయణ స్వామి శ్రీరామాపురం క్షేత్రంలో దర్శనమిచ్చారు, పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఆలయ నిర్వాహకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన బ్రహ్మోత్సవాలు, బుధవారం ఉదయం నుంచి మండప అర్చనలు, సర్ప సూక్త పారాయణం, సమస్త పరివార దేవత మూర్తుల హోమాలు, పూర్ణాహుతి, పంచామృత స్నానం, మహా కుంభాభిషేకం, చక్రస్థానం, మహా నైవేద్యం మంగళ హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు, రాత్రి అంగరంగ వైభవంగా గరుడ వాహనం మయూర నెమలి వాహనంపై శ్రీ మహాలక్ష్మి సమేత మోక్ష నారాయణ స్వామి, శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికందర షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి, శ్రీ సంజీవిని సహిత వీరాంజనేయ స్వామి వార్ల గ్రామస్తవం ఆలయ మాడవీధుల్లో ఘనంగా సాగింది, ఉత్సవ మూర్తుల ఊరేగింపు ఉత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు కదలిరాగా వేలతాళాలు దేవస్థానం పరివారం వెంట రాగా ఎంతో అద్భుతంగా స్వామి వార్ల వాహన సేవలు జరిగాయి, బ్రహ్మోత్సవాలలో యధావిధిగా జరగవలసిన పూజా కార్యక్రమాలను అర్చకులు కొనసాగించారు, రంగురంగుల విద్యుత్ కాంతులతో శ్రీరామాపురం పుణ్యక్షేత్రం వీరాజిల్లింది, బుధవారం నిత్య కళ్యాణం మూర్తులకు బ్రహ్మోత్సవములు చివరి రోజు కావడంతో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివార్ల దర్శనం చేసుకున్నారు, పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఆలయ నిర్వహకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ న్యూ క్యాటగిరి బండలాగుడు పోటీలను ప్రారంభించారు, సాయంత్రం బృందావనం దేవత మూర్తుల రూపాయలచే బహురమ్య అద్భుత నాట్య ప్రదర్శన, అలాగే రాత్రి ఫ్రెండ్స్ ఆర్కెస్ట్రా వారిచే డాన్స్ బేబీ డాన్స్, సంగీత కళాకారులచే సినీ పాటలు, నృత్యాలు, విన్యాసాలు అద్భుత నృత్య ప్రదర్శన కోలాటం జరిగాయి, స్వామివార్ల దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాంరెడ్డి వారి ధర్మపతిలు బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు, అంగరంగ వైభవంగా భక్త జనంతో శ్రీ మోక్ష నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు ముగిశాయి..

## ప్రజలు కక్షలకు దూరంగా ఉండాలి

**సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన - గణేష్‌పురంలో పోలీస్ నాకాబంది**



వల్లూరు, మేజర్‌న్యూస్: ప్రజలు కక్షలకు దూరంగా ఉండి ప్రశాంత జీవనం సాగించాలని వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న కమలాపురం ఎస్ఐ విద్యా సాగర్ రావు సూచించారు, బుధవారం మండల పరిధిలోని వల్లూరులోని హరిజనవాడ, గణేష్ పురంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బందితో కలిసి నాకబంది నిర్వహించి ఆ ప్రాంత ప్రజలకు అవగాహన కలిగించారు, చోరీలు సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు, ఏవైనా సమస్యలు ఉంటే పోలీసు వారి దృష్టికి తీసుకురావాలన్నారు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనాలను జాగ్రత్తగా నడపాలని సూచించారు, ప్రజలకు పోలీస్ శాఖ ఎప్పుడు అందుబాటులో ఉంటుందని తెలియపరిచారు..

## ఉచిత మినరల్ ప్లాంట్, విలేజ్ పార్కును ప్రారంభించిన రితిష్ రెడ్డి, సూర్య నారాయణరెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలంలోని కుంభగిరి గ్రామపంచాయతీ బీసీ కాలనీలో తెలుగుదేశం పార్టీ నాయకులు లక్కిరెడ్డి నారాయణరెడ్డి, పాలకొండురాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాల కొండు రాజారెడ్డి, పోతిరెడ్డి కృష్ణారెడ్డి, జెసిబి సుబ్బారెడ్డి, తిరుపాల్రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి కడప జిల్లా నూతనడీసీసీ బ్యాంకు ఛైర్మన్ మంచూరుసూర్యనారాయణ రెడ్డి , అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డిసమక్షంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీసమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డి మరియు కూటమి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్నలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అలాగే సోమశిల పునరావసకాలని చెన్నేపల్లి కాలనీ వద్ద పార్క్ లో మొక్కలు నాటి మొక్కలకు నీళ్లు పోసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపుమునిరెడ్డి, అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ ఇన్చార్జి పోతిరెడ్డి రెడ్డయ్య, బోవిల్ల జై కృష్ణారెడ్డి, బోవిల్ల. నర్సారెడ్డి, బోవిల్ల అబి రెడ్డి గారి నర్సింహారెడ్డి,చిలిపి కృష్ణారెడ్డి, రాధాకృ ష్ణారెడ్డి, కోటపాటి పెంచలయ్య, పరశురాముడు, ఈశ్వరయ్య, కాసల టైలర్ ఐవారయ్య, వరికుంట హరి బాబు కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.


## ఐదు చిన్నారుల మృతదేహాలు లభ్యం



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్:** బ్రహ్మంగారిమఠం మండలంలోని మల్లేపల్లి గ్రామంలోని చెరువులో మంగళవారం సుమారు మూడు గంటల ప్రాంతంలో ఐదుగురు చిన్నారులు ఈతకు వెళ్లారు. చిన్నారులు సాయంత్రానికి ఇంటికి రాకపోయేసరికి వారి కుటుంబ సభ్యులు వెతుకులాడుతుండగా చెరువు గట్టు పైన చెప్పులు వారి బట్టలు ఉండడంతో అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు గజ ఈతగాలను ఫైర్ సిబ్బందిని పిలిపించి చెరువులు చిన్నారుల మృతదేహాల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మంగళవారం రాత్రి సుమారు 11:30 గంటల ప్రాంతంలో ఐదుగురు చిన్నారుల మృతదేహాలు లభ్యమయ్యాయి అక్కడికి వచ్చిన బంధువులు తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా వినిపించుటతో రోదనలు తో శోకసముద్రమయ్యింది. చిన్నారులు వేసవి సెలవుల కోసమని అవ్వగారూరైన మల్లేపల్లికు ఆళ్లగడ్డ మండలం బోధనం గ్రామానికి చెందిన చరణ్ (15) పార్థు (12) జమ్మలమడుగు మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన హర్ష (12) మల్లేపల్లికి చెందిన దీక్షిత్( 12) కాషాయం మండలం మల్లేరు కొట్టాల గ్రామానికి చెందిన తరుణ్ (10) చిన్నారులు మృతి చెందారు. చిన్నారుల మృతదేహాలు లభ్యమయ్యే వరకు మైదుకూరు డిఎస్పి రాజేంద్ర ప్రసాద్ రూరల్ సిఐ శివశంకర్ సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ఇంకా ఎస్సైలు పోలీస్ బృందం అక్కడే ఉన్నారు. చిన్నారుల మృతదేహాలను బద్వేల్ పోస్టు మార్టం నిమిత్తం మంగళ వారం రాత్రి బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పాలీసెట్ ఎంట్రన్స్ ఫలితాల్లో సత్తా చాటిన ఎర్రగుంట్ల విద్యార్థి

**జిల్లాలో 3 స్థానం, రాష్ట్రంలో 76 ర్యాంకు**



**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల పట్టణంలోని వేంపల్లి రోడ్డున ఉన్న శ్రీ కృష్ణ చైతన్య హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థి మోప్పురి శ్రావణ్ కుమార్ పాలిసెట్ ఎంట్రన్స్ ఫలితాలలో సత్తా చాటాడు. రాష్ట్రంలో 76 వ ర్యాంకు సాధించి జిల్లాలో 3వ ర్యాంకు సాధించాడు. ఎలాంటి కోచింగ్ లేకుండానే ఇంటి వద్దనే ఉండి శ్రావణ్ కుమార్ కష్టపడే పాలిసెట్ లో రాష్ట్ర జిల్లా స్థాయిలలో ప్రతిభ కనబరిచాడు . పాలిసెట్ ఎంట్రెన్స్ ఫలితాల్లో 120 మార్కులు గాను, 118 మార్కులు సాధించాడు. పాఠశాల కరస్పాండెంట్ తుపాకుల రామ్మోహన్ రెడ్డి మరియు పాఠశాల అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు .పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కూడా శ్రావణ్ కుమార్ 600కు మార్కులకు 596 మార్కులు సాధించాడు.

# పుష్పగిరి గిరి ప్రదక్షిణ పురాతన కాలం నాటి ఆనవాయితీ



ఖాజీపేట మేజర్ న్యూస్ గిరి ప్రదక్షిణ అనగానే భక్తుల మదిలో మెదలాడేది అరుణాచలం గిరి ప్రదక్షిణ . అలాగే పుష్పగిరి గిరి ప్రదక్షిణ సైతం అనాది కాలంలో ఉన్న సంప్రదాయపు ఆనవాయితీ అని కడప జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మరియు డిస్టిక్ ఎండోమెంట్ ఆఫీసర్ మహోదయ శ్రీ ఈ మల్లికార్జున ప్రసాద్ గారు పేర్కొన్నారు. పుష్పగిరి గిరి ప్రదక్షిణ ఆది పూజ ప్రాచీన సంప్రదాయని పునఃరుద్ధరించుటకు శ్రీరామరాజ్యం హిందుత్వ చైతన్య వేదిక ట్రస్ట్ రెండు సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత శ్రీ పాపవినాసేశ్వర స్వామి వారికి ఆది పూజ చేసి పుష్పగిరి గిరి ప్రదక్షిణను వైశాఖ మాస పౌర్ణమికి పునః ప్రారంభం చేశారు దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మరియు డిస్టిక్ ఎండోమెంట్ ఆఫీసర్ జి మల్లికార్జున ప్రసాద్ . ఈ సందర్భంగా మల్లిఖార్జున ప్రసాద్ కి శ్రీరామరాజ్యం హిందుత్వ చైతన్య వేదిక ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు అంబాబత్తుల అండకొండ రాముడు ప్రత్యేకమైన ధన్యవాదాలు అభినందనలు తెలిపారు. ఇలాంటి అధికారులు దేవాదాయ ధర్మాదా య శాఖలో ఉండడం అదృష్టం. నీతి నిజాయితీకి మారుపేరుగ, ప్రాచీన సంప్రదాయాన్ని పరిరక్షకుడిగా జి మల్లికార్జున ప్రసాద్‌ను అంబాబత్తుల అండకొండ రాముడు కొనియాడారు. పుష్పగిరి గిరిప్ర దక్షిణ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లిన ప్పుడు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు ఎంక్వయిరీకి ఆదే శించి శ్రీ పాపవినాశేశ్వర స్వామి వారికి ఆది పూజలు జరుగుటకు పుష్పగిరి గిరి ప్రదక్షిణ పూర్వ వైభవంకు సహకరించారని ఇందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఆవుల బసిరెడ్డి, అంబాబత్తుల అండకొండ రాముడు, కిషోర్ యాదవ్, అశ్విని, బాలస్వామి, జింఖా మహేష్, వెంకటసాయి, చిన్న పుల్లయ్య, కొట్లూరు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు.

# సూపర్ సిక్స్ హామీ పథకాలు ఎక్కడ చంద్రబాబు

## వైఎస్ఆర్సిపి నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ రామ్ లక్ష్మణ్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ ఎన్నికల ప్రచార సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చింది. ప్రస్తుతం హామీలు అమల్లో లేవని వైయస్ఆర్సీపీ పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు వి.రామ్ లక్ష్మణ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, వైఎస్ ఆర్సీపీ ఎస్టి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్ లు ప్రశ్నించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్ – 24 గంటల నిరంతర పరీక్ష సాగు కరెంట్, బ్యాంకు రుణాల మాఫీ – రైతులు, మహిళా సంఘాలకు రుణ మాఫీ, ఉద్యోగ అవకాశాలు – నిరుద్యోగ భృతి, కొత్త ఉద్యోగాల భర్తీ, ఆరోగ్య సేవలు – ఉచిత వైద్యం, మెరు గైన వైద్య సేవలు, నూతన పింఛన్లు – వృద్ధులు, వికలాంగులకు పెరిగిన మొత్తంతో పింఛన్, నిరుపేదలకు ఇంటి స్థలాలు – గృహ నిర్మాణ ప్రణాళికలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ హామీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు.కానీ, ప్రస్తుతానికి వీటిపై ఎటువంటి స్పష్టత లేకపోవడంతో ప్రజల్లో నిరాశ, అసంతృప్తి ఉందన్నారు. కూటమి ప్రభుత్వము హామీలు నెరవేర్చనిా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో వైసిపి పార్టీ ఆధ్వర్యంలో ఎండగడ తామని వైఎస్ఆర్సిపి యూత్ నాయకులు కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మురికి కూపాలుగా మారిన రోడ్లు

## కాలువల్లో పూడికలు తీసుకొంటున్న ప్రజలు

వేంపల్లె, మేజర్ న్యూస్: పంచాయతీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు 5 నెలలుగా జీతాలు రాక పోవడంతో రోడ్లన్నీ మురికి నీటీతో నిండి పోయాయి. దీంతో దుర్వాసన వెదజల్లడంతో పాటు ప్రజలు నడవలేని పరిస్థితిలో రోడ్లు ఉండడంతో అయా ప్రాంతాల్లో ఉన్న ప్రజలే డ్రైనేజీ కాలువల్లో ఉన్న పూడికలను స్వయం తీసుకొంటున్నారు. శ్రీరాంనగర్ వీధిలోని కాలేజీ రోడ్డులో ఉన్న డ్రైనేజీ కాలువలు చెత్తతో నిండి పోయి మురికి నీరు కాలువల్లో ప్రవహించకుండా రోడ్డుపై నిలిచి పోయింది. దీంతో అ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు దుర్వాసన వెళ్లుతున్న విషయాన్ని ఎన్నో సార్లు పంచాయతీ అధికారులకు, పారిశుధ్య కార్మికులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. అలాగే పంచాయతీ సిబ్బందికి అధికారులు జీతాలు ఇవ్వక పోవడంతో విధులోకి వెళ్లక పోవడంతో డ్రైనేజీ కాలువల్లో ఉన్న చెత్తను తోలగించే వారు కరువయ్యారు. దీంతో పారిశుధ్య కార్మికులపై అధికారులపై పనులు చేస్తారని నమ్మకం లేక పోవడంతో బుధవారం టిడిపి పార్టీకి చెందిన ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో కాలేజీ రోడ్డులోని డ్రైనేజీ కాలువల్లోని ప్రజల సహకారంతో మురికి నీరు రోడ్డుపై ప్రవహించకుండా కాలువల్లో ఉన్న చెత్తను తొలగించడం జరిగింది. ఎన్నో సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా డ్రైనేజీ కాలువల్లో ఉన్న చెత్తను తొలగించలేదని అందుకే అ కాలనీలో ఉన్న వారు అందరూ కలిసి పూడికలను తొలగించినట్లు ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య తెలిపారు. రోడ్డుపై మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు పెరిగి పోవడంతో పాటు ప్రజలు రహదారిలో నడపలేక పోతున్నట్లు చెప్పారు. ఇంత అధ్వానంగా ఎన్నడూ చూడలేదని చెప్పారు. పంచాయతీ పాలక మండలి కూడ



పట్టించుకోవడం లేదని అన్నారు. కాలువల్లోని చెత్తను తొలగించి రోడ్లపై మురుగునీరు ప్రవహించకుండా చేసి ప్రజలు రోగాల భారిన పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లా ఉన్నతాధికారులైన వేంపల్లె పంచాయతీపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయా ప్రాంతాల ప్రజల కోరారు.

# నేటి తరానికి కుటుంబ విలువలు తెలిపేందుకు కుటుంబ దినోత్సవం

## నేడు అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: అంతర్జాతీయ కుంటుబ దినోత్సవం ప్రతి ఏట మే 15న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. నేటికాలంలో సమాజంలో కుటుంబ వ్యవస్థ బలహీనపడుతున్న ఈ నేపథ్యంలో కుటుంబాల విలువలను తెలియజేయడంకోసం ఈ కుటుంబ దినోత్సవం నిర్వహించబడుతుంది.

**ప్రారంభం** : గతంలో మాదిరిగా ప్రస్తుతం ఉమ్మడి కుటుంబాలు ఉండడం లేదు. ఈ పరిణామం వల్ల ఒంటరితనం పెరిగిపోయి వ్యసనాలకు బానిసలు కావడం, పట్టించుకునేవారు లేకపోవడంతో మహిళల పై పనిభారం పెరిగి వారి ఆరోగ్యం దెబ్బ తినడం వంటి సమస్యలు తలెత్తుతు న్నాయి. కుటుంబ వ్యవస్థ బలహీనమవ్వడం మూలంగా సమాజంలో జరిగే దుష్పరిణామాలు గ్రహించిన ఐక్యరాజ్య సమితి కుటుంబ వ్యవస్థను పటిష్టం చేయడంకోసం 1993, మే 15న అంతర్జా తీయ కుంటుబ దినోత్సవం ప్రారంభించింది

**లక్ష్యం** :మన సమాజంలో కుటుంబాలు పోషించే కీలక పాత్రను, ప్రాముఖ్యతను, వారు ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక, జనాభా సమస్యల గురించి అవ గాహన పెంచడానికి, సమాజంలో కుటుం బం కీలక పాత్రను బాగా అర్థం చేసుకోవడా నికి, ప్రపంచవ్యాప్తంగా కుటుంబాలు ఎదు ర్కొం టున్న సవాళ్లను పరిష్కరించడానికి, అంతర్జాతీయ సమాజాన్ని ప్రోత్సహించడానికి ఐక్య రాజ్య సమితి ఈ దినోత్సవం రోజును ఏర్పాటు చేసింది. ఒక రకంగా భావిస్తే, అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం మన కుటుంబాలలో మేము పంచుకునే ప్రేమ, బంధం, సంబంధాల మద్దతును జరుపుకునే రోజుగా భావించవచ్చు. సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతున్న ప్పటికీ, సమాజంలో కుటుంబ వ్యవస్థ బలహీనపడుతున్న విషయాన్ని గుర్తించి, కుటుంబ విలువలను తెలియజేయ డం కోసం, ఉమ్మడి కుటుంబాల అవసరం గురించి వివరించడం కోసం ఈ రోజును ప్రత్యేకంగా కేటాయించారు.

**కార్యక్రమాలు** 1. కుటుంబ వ్యవస్థను కాపాడుకోవడం అనే అంశాన్ని వివరిస్తూ ప్రజా చైతన్యంకోసం ప్రపంచవ్యాప్తంగా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించబడుతున్నాయి. 2. 1993 నుంచి మొదలైన ఈ కార్య క్రమం లో ప్రతిఏట ఒక అంశం థీమ్గా ప్రకటించ బడుతుంది. 3. 2016: హెల్తీ లైవ్స్ అండ్ సస్టైయినబుల్ ఫ్యూచర్
4. 2018: కుటుంబాలు, అందరికీ భాగస్వామ్యం కల్పిం చుకునే సమాజాలను నిర్మించడం.

# హరిత రాయబారుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

## డిప్యూటీ ఎంపిడిఓ సురేష్ బాబు

చెన్నూరు – మేజర్ న్యూస్ పంచాయతీలో ప్రజల ఆరోగ్యానికి కృషి చేసే క్లాప్ మిత్రలు వారి ఆరోగ్యం పై కూడా శ్రద్ధ వహించాలని డిప్యూటీ ఎంపిడిఓ సురేష్ బాబు అన్నారు. చెన్నూరు మేజర్ గ్రామ పంచాయతీలో పని చేస్తున్న హరిత రాయబారులకు సర్పంచ్ వెంకట సుబ్బయ్య (కళ్యాణ్)ఆధ్వర్యంలో సేఫ్టీ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ పాల్గొని హరిత రాయబారులకు సేఫ్టీ కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిత రాయబారులు ఆరోగ్యంగా ఉంటేనే గ్రామ పంచాయతీ కూడా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని చేతి గ్లౌజులు, పారలు, గడ్డ పారలు, దంతెలు, పులి పంజాలు, టబ్బులు, సేఫ్టీ కిట్లు పంపిణీ చేశామన్నారు. ఇంటి ఇంటి చెత్త సేకరణ చేసేటప్పుడు గ్లౌస్ ధరించి తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.



# మాలేపాడు గ్రామంలో స్మశాన రోడ్డుపై సమస్యలు

## జనసేన నాయకుల ఫిర్యాదు







యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండలంలోని మాలేపాడు గ్రామంలో స్మశానా నికి వెళ్లే మార్గం ముళ్ళ చెట్లతో నిండిపోయి, అత్యంత దారుణ పరిస్థితిలో ఉంది. దీంతో గ్రామంలో మరణాలు సంభ వించినపుడు శవాలను స్మశానానికి తరలిం చడం గ్రామస్థులకు సవాలుగా మారింది. అంతేకాకుండా, గ్రామంలో వ్యక్తిగత వాడుక చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ, జనసేన పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ ఆదేశాల మేరకు మాలపాడు గ్రామ జనసేన నాయ కుడు ఈ. ఆదినారాయణ యర్రగుంట్ల మం డల విస్తరణ అధికారి రంతులయ్యను కలిసి ఫిర్యాదు చేశారు. సమస్యలపై ప్రత్యక్షంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# రిచ్ కిడ్ సినిమా షూటింగ్ పూర్తి

## మా ఊరి సినిమా ప్రొడ్యూసర్ మంజునాథ్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోరిచ్ కిడ్ సినిమా షూటింగ్ జరుగుతుండడంతో ప్రజలు సినిమా షూటింగ్ చూసేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా మా ఊరి సినిమా ప్రొడ్యూసర్ మంజునాథ్ రెడ్డి (బుల్ రెడ్డి) ఈ రిచ్ కిడ్ సినిమాలో మెయిన్ లీడ్ లో నటిస్తున్నాడు. డైరెక్టర్ లు గా షఫీ, అనిల్, కెమెరామెన్ మళ్లీ, ధర్మల ఆధ్వర్యంలో ఈ సినిమా చిత్రీకరిస్తా ఉన్నారు. బుధవారం ఈ సినిమాలోని సన్నివేశంలో భాగంగా ఫైట్ సీన్లు అదరగొట్టారు. ఈ సందర్భంగా మంజునాథ రెడ్డి (బుల్ రెడ్డి) మాట్లాడుతూ గతంలో మా ఊరి సినిమా పులివెందుల నియోజకవర్గం లోనే తీసి ఆ సినిమాకు మంచి పేరు వచ్చింది అన్నారు. ఇప్పుడు రిచ్ కిడ్ సినిమా పూర్తి అయిపోయిందన్నారు. తొందర్లోనే ఈ సినిమాను రిలీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సినిమాలో ప్రత్యేక సన్నివేశంలో రాజక్కగా విలన్ క్యారెక్టర్ పులివెందుల బిడ్డ అమ్ములు నటించిన అన్నారు. అమ్ములు ఇచ్చిన క్యారెక్టర్ ఆమె అదరగొట్టిం దన్నారు. పులివెందుల ప్రాంతంలో ఎంతోమంది కళాకారులు ఉన్నారన్నారు. వారందరి కలలు బైటికి తీయడమే లక్ష్యంగా సినిమాలు తీస్తున్న అన్నారు. తొందరలోనే మరొక సినిమా తీయబోతున్నట్లు ఆయన తెలిపారు. టీమ్ మెంబర్లుగా వినయ్, జయపాల్ , ఖాసీం లు, ఉన్నారన్నారు. ఈ సినిమాలో రైతుబిడ్డ హరి, మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పఠాన్, రాఘవేంద్రారెడ్డి, మురళి, మురళీధర్ తదితరులు నటిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పండ్ల తోటల పెంపకం పై దరఖాస్తుల స్వీకరణ

## ఎంపీడీవో వెంకటరమణయ్య



ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీలోని ఆసక్తి గల రైతుల వద్ద నుంచి పండ్ల తోటల పెంపకం కొరకు దరఖాస్తులను స్వీకరించాలని ఎర్రగుంట్ల ఎంపీడీవో వెంకటరమణయ్య తెలియజేశారు. బుధవారం ఎర్రగుంట్ల ఎంపీడీవో సభా భవనం నందు ఉద్యాన శాఖ ఉపాధి హామీ పథకం సిబ్బంది, వ్యవసాయ శాఖ ల గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను ఏర్పాటు చేసి పండ్ల తోటల పెంపకపై రైతులు వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉద్యాన శాఖకు సంబంధించి పనుల తోటలను అభివృద్ధి చేయడానికి ఈ అవకాశాన్ని రైతులకు తెలియజేయాలని ఆయన తెలిపారు .

# జెవివి పిల్లల కథా వర్క్‌షాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పిల్లల కథారచనలో సృజనాత్మకతను పెంచేందుకు కథా వర్క్ షాప్ ను కథా వసంతం 2కె25 పేరుతో ఈనెల 24, 25 తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహిస్తున్నామని, పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని జెవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, జెవివి ప్రొద్దుటూరు ఉపాధ్యక్షులు వేంపల్లి రాజశేఖర్ తెలిపారు. బుధవారం ఈ విషయమై స్థానిక నందిని క్లాత్ మార్కెట్ నందు కథా వసంతం పోస్టర్ ను స్థానిక జెవివి ఆఫీసు నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లో కథల పట్ల ఆసక్తి పెంచేందుకు, వారి రచనా నైపుణ్యాలను పెంచేందుకు ఈ వర్క్ షాప్ ఉపయోగపడుతుందని అన్నారు. 10 నుంచి 16 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలకు ఈ కార్యక్రమంలో కథలు ఎలా రాయాలి, రాసేక్రమంలో అందులో ఏఏ అంశాలు ఉండాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి అనే అంశాలపై బాలసాహిత్య రచయితలు వారికి మెలకువలు తెలుపుతారని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి ఉన్న పిల్లలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. వర్క్ షాప్ ని రాదలచిన పిల్లలు 9705432038, 9705333305 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కథా వర్క్ షాప్ రెండు రోజులు స్థానిక ప్రొద్దుటూరులోని శివాలయం పక్కన ఉన్న నందిని క్లాత్ మార్కెట్ నందు గల జెవివి ఆఫీసు నందు జరుగునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కవి మహమూద్, జెవివి జిల్లా గౌరవ సలహాదారులు గోపీనాథ్ రెడ్డి, నాయకులు ఈశ్వరయ్య, మధుసూదన్ రెడ్డి, దేవానంద్, శిరీష, హాసిని, జుబేదా, గురు చందన, సోయబ్, భరత్ నరసింహ, గురు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి



పులివెందుల పులివెందుల పట్టణంలోని గుంత బజార్, పార్నపల్లి రోడ్డు తదితర ప్రాంతాలలో డ్రైనేజ్ సమస్యలు నెలకొన్నాయని మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి దృష్టికి ప్రజలు తేవడంతో బుధవారం మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్ లు డ్రైనేజ్ సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో సమస్యలను ఎప్పటికప్పుడే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజల కూడా డ్రైనేజీలలో ఏవి పడితే అవి వేరాదన్నారు. కొంతమంది డ్రైనేజీల పై మూతలు తెరిచి పెడుతున్నారని ఇళ్లలోని చెత్తాచెదారాలు అందులో వేయడం జరుగుతుం దన్నారు. అలా వేయడం వల్ల పైపులలో అడ్డపడి నీళ్లు పోకుండా పైకి రావడం జరుగు తుందన్నారు. మున్సిపాలిటీకి ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఖాదర్ బాషా, రవికుమార్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం తెల్లవారు జామున గుర్తు తెలి యని వ్యక్తి మృతి చెందాడని రూరల్ సిఐ బాలమద్దిలేటి తెలిపారు. స్థానిక ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డు లోని సినీ హబ్ దగ్గర ఉన్న హరూన్ బజాజ్ మోటార్ సైకిల్ షోరూమ్ వద్ద సుమారు 60-65 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తి చనిపోయి ఉండగా, అక్కడి వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ వారు వెళ్లి ఆ శవాన్ని పరిశీలించి చుట్టు పక్కల విచారించగా వివరాలు తెలియ రాలేదని వివరించారు. శవాన్ని ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ వారు ప్రొద్దుటూరు గవర్న మెంట్ ఆసుపత్రిలోని మార్చురిలో ఉంచామని, వివరాలు ఎవరికైనా తెలిస్తే వారు ప్రొద్దుటూరు రూరల్ సిఐ 9121100597, ఎస్సైలు 9121100598, 9121100599 నంబర్ల కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# నష్టపోయిన అరటి రైతులు ఆదుకోవాలి



పులివెందుల మేజర్ న్యూస్ రెండు రోజులు కిందట విపరీతమైన గాలి వర్షానికి ఈ కొత్తపల్లి గ్రామంలోఅరటి చెట్లు ధ్వంసం అయ్యి నేలమట్టం అవడం జరిగింది. రైతుకు జరిగిన నష్టం విషయాలను తెలుసుకున్న బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు. కొడుమూర్తి శ్రీరాములు రైతు తోటల వద్దకు వెళ్లి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు. అండగా ఉంటామని ప్రతి ఒక్క రైతుకు. పరిహారం. అందే విధంగా కృషిచేసి ఉన్నతాధికారుల. దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం రైతుకు అండగా నిలుస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. అనంతరం గ్రామ సచివాలయ అధికారి ఆర్టికల్చర్ విభాగానికి సంబంధించిన అధికారికి కలిసి. వినతిపత్రం ఇచ్చి నష్టపో యిన ప్రతి ఒక్క రైతుకు పరిహారం అందే విధంగా కృషి చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి బిజెపి సీనియర్ నాయకులు జిల్లా హార్టికల్చర్ సెల్ కన్వీనర్ ఉపేందర్ రెడ్డి సీనియర్ నాయకులు పెద్దనారప్ప గంగిరెడ్డి బాధిత రైతులు పాల్గొనడం జరిగింది.

# హామీలన్నీ "కహానీ"లేనా?

## ఎన్నికల వాగ్దానాలకు ఏడాది కావస్తోంది... షేక్ మహబూబ్ బాషా



పెండ్లిమర్రి,, మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడాది కావస్తున్నా నాయకులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల హామీలు అమలు చేయకపోవడం చాలా బాధాకరమని పెండ్లిమర్రి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా ఆరోపించారు. రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేసే కూలీలకు కనీస కూలీని ప్రభుత్వం ప్రకటించాలని.రాయలసీమ ప్రాంతంలో ఉన్న ప్రధాన కార్యాలను అమరావతికి తరలిస్తే రాయలసీమ ప్రాంతంలో ఉన్న జిల్లాల ప్రజలు తీవ్రంగా నష్టపోతారని. ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరగా అమలు అయ్యేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలలో ఉన్న యువతకు ఉపాధి కల్పించి రాయలసీమ ప్రాంతంలో ఉన్న జిల్లాలను అభివృద్ధి చేయాలన్నారు

# రాజీనామా చేసిన వైఎస్ఆర్సిపి కౌన్సిలర్



ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలో 13వ వార్డు వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ షేక్ కలీమున్నీషా తన కౌన్సిలర్ పదవికి రాజీనామా చేశారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ శేషఫణిని కలిసి తన రాజీనామా పత్రాన్ని ఆయనకు తన భర్త కోకోకోల గౌస్‌తో కలిసి ఆమె అందజేశారు. వారు మాట్లాడుతూ వ్యక్తిగత కారణాల వల్ల తన కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.

## 20న దేశవ్యాప్త సమ్మె కార్మికులు జయప్రదం చేయాలని

# కరపత్రాలను ఆవిష్కరించిన సిఐటియు నాయకులు



పులివెందుల మేజర్ న్యూస్.. 20న దేశవ్యాప్త సమ్మె జయప్రదం కోసం కరపత్రా లను ఆవిష్కరించిన కార్మిక సంఘం నాయకులు కనీస వేతనం 26 వేలు చెల్లించాలని,కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లు రద్దుచేయాలని,కోరుతూ మే 20 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం గఫూర్ డ్రైవింగ్ స్కూల్ నందు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వాడితో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం మోడీ ప్రభుత్వం భారతీయ కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోట్లు తెచ్చిందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్ల వల్ల కార్పొరేట్ల లాభాలు పెరిగి, కార్మికులు ఏ హక్కులు లేని బానిసలుగా మారిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు.3 నల్ల చట్టలతో రైతులను,4 లేబర్ కోడ్లలో కార్మికులను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు కరోనా సంక్షోభాన్ని, ఉగ్రవాద సంక్షోభ పరిస్థితులను మోడీ మతోన్మాద ఎజెండాను అమలుపరిచేం దుకు, కార్పొరేట్ శక్తులను సంతృప్తి పరిచేందుకు వాడుకుంటుందని వారు విమర్శించారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలకు సమ్మెల ద్వారా కట్టడి చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకింగ్, ఎల్ఐసి, పోస్టల్, బిఎస్ఎన్ఎల్ పాల్గొంటున్నారని, ప్రభుత్వ పథకాలలో పనిచేసే ఉద్యోగులు,అసంఘటిత కార్మికులు అందరూ కూడా సమ్మెను బలపరచడం ద్వారా మోడీ కార్పొరేట్ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమంల సిఐటియు నాయకులు విశ్వనాథ్, హరి శివయ్య, రామాంజనేయులు బాబా ఫక్రుద్దీన్, అశోక్ కుమార్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రథమ ప్రాధాన్యం

## మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం



ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలోని వార్డులలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషఫణిలు తెలియజేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శేషఫణి మాట్లాడుతూ వార్డులలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి ముందంజలో ఉంటామన్నారు. కౌన్సిలర్లు వారిలో వార్డులో నెలకొన్న సమస్యలను కౌన్సిల్లో తెలియజేస్తే వాటిని పరిష్కారం చేస్తామన్నారు. అంతే కాకుండా ప్రస్తుతం కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలియజేశారు .ఈ సందర్భంగా కౌన్సిలర్ లక్ష్మీ ఈశ్వరి మాట్లాడుతూ తన వార్డులో నీటి ట్యాంకు శుభ్రం చేయక చాలా రోజులు అవుతుందని తెలిపారు. వెంటనే ట్యాంక్ శుభ్రం చేసి కింది భాగంలో ఉన్న అపరిశుభ్రతను కూడా శుభ్రం చేయాలని కోరారు. అనంతరం కౌన్సిలర్ నాగిరెడ్డి మాట్లాడుతూ కౌన్సిలర్లకు తెలియ కుండా వార్డులలో పనులు జరుగుతున్నాయని తెలిపారు. కౌన్సిలర్ కు తెలియకుండా పనులు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు . తన వార్డులో ఉన్న విద్యుత్తు లైను తొలగింపు పై వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లు జైబున్నీసా, చంద్రకళ, కౌన్సిలర్లు లక్ష్మీ ఈశ్వరి , సునీత , వెంకట లక్ష్మమ్మ , నాగిరెడ్డి, ఎరుకల రెడ్డి, పెన్నా రషీద్, కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రఫీ లతోపాటు డిప్యూటీ తాహసిల్దార్ యామని ,విద్యుత్ శాఖ ఏఈ ప్రియదర్శని రెడ్డి, టీఎంసీ నాగేంద్ర, టిపిఓ రమణారెడ్డి మున్సిపల్ ఏఈ లు సంతోష్ , మునేశ్వర్ రెడ్డి లతోపాటు ఇతరులు పాల్గొన్నారు.

# గ్రామసభలు సద్వినియోగం చేసుకోండి






సింహాద్రిపురం గ్రామంలో రైతులు గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలని సింహాద్రిపురం ఎంపీడీవో కృష్ణమూర్తి, ఏపీఓ జయభారతి రైతులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ మరియు ఉద్యానవన శాఖ వారి సమన్వయము తో 25రకాల పంటలు వేసుకునే రైతుల వివరాలు సేకరించడానికి 16వ తేది మొదటి గ్రామ సభ, 23వ తేది రెండవ గ్రామ సభ నిర్వహించడం జరుగుతుంది. కావున అందరు రైతులు అనగా చిన్న, సన్న కారు మరియు పెద్ద రైతులు ఈ అవకాశం వినియోగించు కో వలసిన నది గా కోరడమైనదని సింహాద్రిపురం ఎంపీడీవో తెలిపారు.

# పుచ్చకాయ తినేసి గింజలు విసిరేస్తున్నారా?

## గింజల్లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి




దువ్వూరు, మేజర్ న్యూస్ : పుచ్చకాయలోని ఎర్రటి భాగాన్ని తినేసి, దానిలోని విత్తనాలు పడేస్తుంటారు. ఇది సాధారణంగా అందరూ చేసేదే. ముఖ్యంగా నోటిలో పుచ్చకాయ గింజలు పొరబాటున కొరికితే కొంచెం చిరాకు వస్తుంది కూడా. కానీ మీకూ తెలుసా? పుచ్చ విత్తనాలు ఎన్ని రెట్లు పోషకమైనవో? ఇందులో మెగ్నీషియం, ఐరన్ సహా వివిధ ప్రయోజనకరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. పుచ్చకాయ, రసం, రుచి, అందులోని పోషక విలువలు అన్ని ప్రత్యేకమైనవే. అందుకే అందరూ వీటిని ఎంతో ఇష్టంగా తింటుంటారు. ముఖ్యంగా అందరూ పుచ్చకాయలోని ఎర్రటి భాగాన్ని తినేసి, దాని విత్తనాలు పడేస్తుంటారు. ఇది సాధారణంగా అందరూ చేసేదే. ముఖ్యంగా నోటిలో పుచ్చకాయ గింజలు పొరబాటున కొరికితే కొంచెం చిరాకు వస్తుంది కూడా. కానీ మీకూ తెలుసా పుచ్చ విత్తనాలు ఎన్ని రెట్లు పోషకమైనవో? ఇందులో మెగ్నీషియం, ఐరన్తో సహా వివిధ ప్రయోజనకరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ విత్తనాలను వేయించి తింటే ఎన్నో రెట్లు పోషక విలువలు లభిస్తాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. పుచ్చకాయ గింజలలో అనేక ఖనిజాలు ఉంటాయి. వీటిలో ఒకటి మెగ్నీషియం. 4 గ్రాముల విత్తనాలలో దాదాపు 21 మిల్లిగ్రాముల మెగ్నీషియం లభిస్తుంది. ఈ విత్తనాలు శరీర రోజువారీ మెగ్నీషియం అవసరాలలో 5 శాతం. తీరుస్తాయి. అమెరికాలోని మేరీల్యాండ్లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అధ్యయనం ప్రకారం.. రోజూ 420 మిల్లీగ్రాముల మెగ్నీషియం మనకు అవసరం అవుతుందని సిఫార్సు చేస్తోంది. మెగ్నీషియం నరాల, కండరాల పనితీరును నిర్వహించడానికి, అలాగే రోగనిరోధక శక్తి, గుండె, ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చాలా అవసరం. గుప్పెడు పుచ్చకాయ గింజలలో దాదాపు 0.29 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. ఇది రోజువారీ అవసరాలలో 1.6 శాతాన్ని తీరుస్తుంది. పెద్దలకు రోజుకు 18 మిల్లీగ్రాముల ఐరన్ అవసరం. శరీరంలో ఆక్సిజన్ ను తీసుకువెళ్ళే హిమోగ్లోబిన్లో ఐరన్ ఒక ముఖ్యమైన భాగం. ఇది శరీరం కేలరీలను శక్తిగా మార్చడంలో కూడా సహాయపడుతుంది. అయితే పుచ్చకాయ గింజలలో ఫైటేట్ ఉ ంటుంది. ఇది ఇనుము శోషణ, దాని పోషక విలువలను తగ్గించడంలో సహాయపడుతుం ది. పుచ్చకాయ గింజలు జింక్ కు మంచి మూలం. గుప్పెడు (4 గ్రాములు) పుచ్చ గింజల్లో రోజువారీ జింక్ అవసరాలలో 4 శాతం తీరుస్తాయి. జింక్ ఒక ముఖ్యమైన పోషకం. ఇది రోగనిరోధక వ్యవస్థకు చాలా అవసరం. దీనితో పాటు జింక్ శరీర జీర్ణ, నాడీ వ్యవస్థలకు, కణాల పునరుత్పత్తి, విభజనకు, రుచి, వాసన వంటి లక్షణాలు సక్రమంగా నిర్వహించడానికి అవసరమైన పోషకం. కాబట్టి పుచ్చగింజలను ఇకపై పడేయకుండా తినేయాలని నిపుణులు తెలియజేస్తున్నారు

# పెద్ద ఎత్తున ఉపాధి పనుల్లో అక్రమాలు

## ఉపాధి హామీ పనులపై నిగ్గు తేల్చాలి

## ముఖ్యమంత్రికి, కలెక్టర్‌కి లేఖ రాసిన ఎంపీ అవినాష్ రెడ్డి




పులివెందుల మేజర్ న్యూస్ ఉపాధి హామీ పనులలో అవకతవకలు జరుగుతున్నాయి, పక్కా ఆధారాలతో సహా జిల్లా కలెక్టర్ కి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి బుధవారం లేక వ్రాశారు. ఈ లేఖలో వైయస్ఆర్ కడప జిల్లాతో పాటు, ఆంధ్రప్రదేశ్ అంత పెద్ద ఎత్తున ఉపాధి పనుల్లో అక్రమాలు జరుగుతున్నాయి అని పేర్కొన్నారు.చేయని పనులకు బిల్లులు చేసుకుంటున్నారు అని తెలిపారు.విదేశాల్లో ఉన్న వారిని సైతం మస్టర్లలో చూపుతున్నారు అన్నారు. ఫేక్ జాబ్ కార్డులు సృష్టించి అక్రమంగా నిధులు కాజేస్తున్నారు అన్నారు. చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వంలో ఉపాధి హామీ ఉద్దేశమే దెబ్బతింటోంది అన్నారు. వెంటనే అక్రమాలపై కమిటీ వేసి విచారణ చేపట్టాలి లేకలో కోరారు. నిధులు పెద్ద ఎత్తున దుర్వినియోగం అవుతూ అసలు లబ్ధిదారులు నష్టపోతున్నారు అని పేర్కొన్నారు.పేద వాడికి చట్టప్రకారం అందాల్సిన ఉపాధికి గండి కొడుతున్నారు అన్నారు. వెంటనే ప్రభుత్వం కల్పించుకుని అక్రమాలను నిగ్గు నేను కాల్చిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

# పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్సీ దంపతులు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్. పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీ లోని టీటీడీ కళ్యాణ మండపం సమీపంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గోవిందమాంబ వారి దేవాలయ వార్షికోత్సవం పురస్కరించుకుని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారి సతీమణి తులసమ్మలు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ దంపతులకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, రంగసముద్రం వైస్ సర్పంచ్ రుద్రవరం ప్రసాద్ , జగన్మోహన్ ఆచారి, శ్రీనివాసులు ఆచారి, బాలుడు ఆచారి, ఆలయ కమిటీ సభ్యులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# చెట్లు నదులు, గోవుల వలే పరోపకారం అలవాటు చేసుకోవాలి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: చెట్లు నదులు, గోవుల వలే పరోపకారం అలవాటు చేసుకోవాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గజ్జల వెంకటేశ్వరరెడ్డి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డికె చదువుల బాబు తెలిపారు. స్థానిక రామేశ్వరం బాల బాలికల గ్రంధాలయం ఆధ్వర్యంలో వసంతపేట మునిసిపల్ హైస్కూల్ నందు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో బుధవారం ముఖ్య అతిథులుగా వారు విచ్చేసి విద్యార్థులతో మాట్లాడుతూ చెట్లు నదులు, గోవులు ఇతరులకు మేలు చేస్తున్నాయని అదేమార్గంలో మనం అందరికి మేలు చేయాలని, మనం విద్యనేర్చి విద్యావంతులు కావాలని విద్యావంతుడే రాజుకన్న మిన్నయని అపకారికైనా ఉపకారం చేయాలని ఇదే మన సాంప్రదాయమన్నారు. విద్యార్థులకు నీతికథలు, నీతి పద్యాలు తెలియజేశారు. అనంతరం జిరాఫి చెస్ కోచ్ నాగార్జున, అరవిందలు విద్యార్థులకు జరాపీచెన్, ఖోఖో కబడ్డి, షటిల్ ఆటలలో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మునిసిపల్ స్కూల్ ప్రధానోపాధ్యా యు రాలు సుజాతమ్మ ఉపాధ్యాయులు రవిశంకర్ రెడ్డి, సిబ్బంది రెహ్మాన్ ఖాన్, గ్రంధాలయ రికార్డ్ అసిస్టెంట్ ఇబ్రహీం సాబ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టిపీపీ సీఈ వాసుదేవరావు బాధ్యతలు స్వీకరణ



ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల మండల పరిధిలోని డాక్టర్ ఎం వి ఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్‌గా వాసుదేవరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఏపీ జెన్కో యాజమాన్యం చేసిన బదిలీలలో భాగంగా ఇక్కడ పనిచేసిన సీఈ గౌరీపతి ఏపీ జెన్కో విద్యుత్ సౌద్‌కు బదిలీ అయ్యారు. సీలేరులో సిగా పనిచేస్తున్న వాసు దేవరావు ఆర్టిపిపి చీఫ్ ఇంజనీర్‌గా బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆయన బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఆర్టీపీపీ ఎస్ఈలు సోమశేఖర్ రెడ్డి కృష్ణమోహన్ లతోపాటు ఇతరులు నూతన సీఈ వాసుదేవరావుకు పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికి నారు. అనంతరం ఆర్టిపిపిలోని పలువురు యూనియన్ సంఘాల నాయకులు కలిశారు.

# దళిత భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

## ఎంఆర్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేఖర్



-వేంపల్లె, మేజర్ న్యూస్: దళిత భూములను కబ్జా చేసిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎంఆర్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం మండలం లోని అలిరెడ్డిపల్లెలో కజ్జాకు గురైన దళిత భూములను ఎంఆర్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ దళిత నాయకులతో కలిసి పరిశీలించారు. అలాగే బాధిత దళిత రైతుతో చర్చించారు. అదే విధంగా తహశీల్దార్ ను కలిసి దళిత భూములను అగ్రవర్ణాలకు చెందిన వారు కజ్జా చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకొని దళితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల భూమిని భూకబ్జాదారులు కజ్జా చేయడం మంచి పద్ధతి కాదన్నారు. దళితుల భూముల జోలికి వస్తే ఎంతటి వారైనా సరే వారిపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. పులివెందుల నియోజకవర్గం వేంపల్లె మండలం అల్లిరెడ్డిపల్లి గ్రామంలో దళితుల అనుభవంలో ఉన్న సర్వే నెంబర్ 644/2ఎన్ 1 లో రెండు ఎకరాల దళితుల భూమిని అగ్రవర్ణాలకు చెందిన నాగభూషణ రెడ్డి తన రాజకీయ బలంతో ఆక్రమించాడని చెప్పారు. దళితులపై దౌర్జన్యం చేసి భయభ్రాంతులకు గురిచేసి భూమిని కబ్జా చేయడం జరిగిందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదిగల భూములు ఎవరు కబ్జా చేసిన చూస్తూ ఊరుకోవద్దని కబ్జాకు పాల్పడిన వారిని ప్రభుత్వ అధికారుల ఎదుట నిలబెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకొని మాదికులకు న్యాయం జరిగే విధంగా ముందుండి పోరాడాలని కోరారు. మాదిగలకు ఎక్కడ ఏ అన్యాయం జరిగినా ఎంఆర్ పిఎస్ కమిటీ సభ్యులు అండగా నిలబడి సమస్యను పరిష్కరించే దిశగా పని చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ దృష్టికి కూడ కబ్జాపై తీసుకెళ్లాడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎంఆర్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు వీరపు శేఖర్, ఏపీ ఎంఆర్ పిఎస్ పులివెందుల నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కమ్మటి నాగేంద్ర, వీరపునాయన పల్లి ఇన్ ఛార్జ్ అశోక్, పాలెం భరత్, పాలెం నరసింహులు, లక్ష్మణ్, మణికంఠ, నాగార్జున, శ్రీకాంత్, కిట్టు, మంజు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎద్దులపల్లి చెన్నకేశవులు, బాబు కృష్ణయ్య పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ర్యాలీలు సన్మానాలు




లింగాల మేజర్ న్యూస్: లింగాల గ్రామంలోని లింగాల గ్రామంలో బుధవారం ప్రకృతి వ్యవసాయ గ్రామసభలో భాగంగా ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సన్మాన కార్య క్రమంలో రైతులు చెన్నకృష్ణ రెడ్డి, వీర బ్రహ్మం, రామాంజినేయ రెడ్డి,చంద్ర శేఖర్ రెడ్డికి సన్మానం కార్యక్రమం చేయడం జరి గింది. ప్రకృతి వ్యవసాయ నినాదాలతో పిఎం డిఎస్ నవధాన్యాల పద్ధతులను పాటించాల ని ర్యాలీ చేయడం జరిగింది. కర్ణ పాపయ్య పల్లి గ్రామంలో రైతుల సంఘ సభ్యుల సమ క్షంలో మీటింగ్ పెట్టుకుని ప్రకృతి వ్యవసా యాన్ని అందరూ పాటించేలా ట్రైనింగ్ ఇవ్వ డం జరిగింది శేషారెడ్డి, కృష్ణ అనే రైతులకు సన్మానం చేయడం జరిగింది అక్కడికి వచ్చిన రైతులకు ప్రకృతి వ్యవసాయం పద్ధతులతో పండించినవి తినడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చని పిఎండి ఎస్ నవధాన్యాలు ఖాళీగా ఉన్న భూముల్లో వేయడం వలన వాటి వేర్ల నుండి భూమికి కావాల్సిన ద్రవ పదార్థం అందుతుందని ప్రధాన పంటకు కావలసిన పోషకాలు అంది పంటలు దిగుబడి బాగా పొందవచ్చని ఘనజీవా మృతం, ద్రవజీవామృతం సర్వాంతానికి వాడుతూ పురుగులు, తెగుళ్లకు, కషా యాలు వాడుకోవడం వలన భూమి మన ఆరోగ్యం బాగు పరచుకోవచ్చని అన్నారు కార్యక్రమం లో మాస్టర్ ట్రైనర్ ఏ. భాస్కర్ రెడ్డిమరియు సీసీ, సావిత్రి మేడం మోడల్ మేకర్ యామినీ లత, యూని ట్ ఇంచార్జ్ జయ నాయక్ విఓఏ, అరుణదేవి, రైతులు డ్వాక్రా సభ్యులు ఏపిసి న్ ఫ్,సిబ్బంది ఐసిఆర్‌పిస్ శోభారాణి, శశికళ, అరుణ, కాసింబీ, యశోద, నాగేం ద్రమ్మ, జయలక్ష్మి, రమణ,హెల్త్ డిపార్ట్మెంట్ ఆస వర్కర్ హాజరు కావడం జరిగింది.

# దళిత భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

## ఎంఆర్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేఖర్

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** దళిత భూములను కబ్జా చేసిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎంఆర్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని అలిరెడ్డిపల్లెలో కబ్జాకు గురైన దళిత భూములను ఎంఆర్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ దళిత నాయకులతో కలిసి పరిశీలించారు. అలాగే బాధిత దళిత రైతులతో చర్చించారు. అదే విధంగా తహశీల్దార్ ను కలిసి దళిత భూములను అగ్రవర్ణాలకు చెందిన వారు కబ్జా చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకొని దళితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల భూమిని భూకబ్జాదారులు కబ్జా చేయడం మంచి పద్ధతి కాదన్నారు. దళితుల భూముల జోలికి వస్తే ఎంతటి వారైనా సరే వారిపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. పులివెందుల నియోజకవర్గం వేంపల్లె మండలం అల్లిరెడ్డిపల్లి గ్రామంలో దళితుల అనుభవంలో ఉన్న సర్వే నెంబర్ 644/2ఎన్ 1 లో రెండు ఎకరాల దళితుల భూమిని అగ్రవర్ణాలకు చెందిన నాగభూషణ రెడ్డి తన రాజకీయ బలంతో ఆక్రమించాడని చెప్పారు. దళితులపై దౌర్జన్యం చేసి భయభ్రాంతులకు గురిచేసి భూమిని కబ్జా చేయడం జరిగిందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదిగల భూములు ఎవరు కబ్జా చేసిన చూస్తూ ఊరుకోవద్దని కబ్జాకు పాల్పడిన వారిని ప్రభుత్వ అధికారుల ఎదుట నిలబెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకొని మాదిగలకు న్యాయం జరిగే విధంగా ముందుండి పోరాడాలని కోరారు. మాదిగలకు ఎక్కడ ఏ అన్యాయం జరిగినా ఎంఆర్ పిఎస్ కమిటీ సభ్యులు అండగా నిలబడి సమస్యను పరిష్కరించే దిశగా పని చేస్తామని



తెలిపారు. జిల్లా కలెక్టర్ దృష్టికి కూడ కబ్జాపై తీసుకెళ్లడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎంఆర్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు వీరపు శేఖర్, ఏపీ ఎంఆర్ పిఎస్ పులివెందుల నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కమ్మటి నాగేంద్ర, వీరపునాయన పల్లి ఇన్ ఛార్జ్ అశోక్, పాలెం భరత్, పాలెం నరసింహులు, లక్ష్మణ్, మణికంఠ, నాగార్జున, శ్రీకాంత్, కిట్టు, మంజు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎద్దులపల్లి చెన్నకేశవులు, బాబు కృష్ణయ్య పాల్గొన్నారు.

# కడప ఇండస్ట్రీలో కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

## సిఐటియు డిమాండ్



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కడప నగరంలో ఇండస్ట్రీ నందు అనేక ప్రాక్టీరిలలో పనిచేస్తున్న కార్మికులకు సరైన సౌకర్యాలు, మౌలిక సౌకర్యాలు కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటసుబ్బయ్య చంద్రారెడ్డిలు ఒక సంయుక్త ప్రకటన తెలిపారు. ముఖ్యంగా ఇండస్ట్రీ ఏరియాలో అనేక ఫ్యాక్టరీలు ఉన్నాయని తెలిపారు .ఈ ఫ్యాక్టరీలో సరైన సౌకర్యాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. అంతే కాకుండా సరైన సౌకర్యాలు లేక గతంలో కార్మికులు చనిపోయారని గుర్తు చేశారు. ఇప్పటికైనా ఇండస్ట్రీ అధికారులు ఇండస్ట్రీలపై ఎంక్వయిరీ చేసి మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. సరైన సౌకర్యాలు కనీస వేతనం ఇవ్వ న్నటువంటి ఫ్యాక్టరీలపై చర్యలు తీసుకోవాలని కోరారు.కొన్ని ఫ్యాక్టరీ లు కనీస వేతనం, ఈఎస్ఐ,పీఎఫ్,సరిగా కొన్ని కట్టడం లేదని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల నుంచి బీహార్, ఒరిస్సా కార్మికులను తీసుకొచ్చి ఎక్కువ పని గంటలు, తక్కువ వేతనముతో చాకిరి చేయించుకుంటారని ఆరోపించారు. ఇప్పటికైనా కార్మికులకు మినిమం 26,000 వేతనం, పిఎఫ్ ఈ ఎస్ ఐ మౌలిక సౌకర్యాలు సౌకర్యాలు కల్పించి కార్మికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు .లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# గుడ్స్ వాహనాన్ని ఢీకొట్టిన లారీ

## ప్రమాదంలో గూడ్స్ వాహన డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** బ్రహ్మంగారిమఠం మండలంలోని రేకలకుంట పంచాయతీ, టి.రామాపురం వద్ద మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మైదుకూరు నుంచి సంఘం వెళ్తున్న టాటా ఏసీ గూడ్స్ వాహనాన్ని, బద్వేల్ దిశ నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ సంఘటనలో టెంపో ఆటో డ్రైవర్‌కు రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి.తీవ్రంగా గాయపడిన డ్రైవర్‌ను 108 అంబులెన్స్ ద్వారా తక్షణమే బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం, పరిస్థితి విషమంగా ఉండటంతో అతడిని మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్ కు తరలించారు.ప్రమాద సమాచారం తెలుసుకున్న మఠం పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.స్థానికుల కథనం ప్రకారం, డి అగ్రహారం సబ్ స్టేషన్ వద్ద రహదారి మరమ్మతుల పనులు జరుగుతుండటంతో వాహనాలను వన్వే మార్గంగా మళ్లించారు. అయితే ఈ మార్గంలో సరైన సూచిక బోర్డులు లేకపోవడం,వల్ల ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు.అలాగే రాత్రివేళ వీధి దీపాలు సరిగ్గా లేకపోవడం వంటి కారణాలతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి పనులు చేపడుతున్న



కాంట్రాక్టర్లు ముందు జాగ్రత్త చర్యలపై దృష్టి సారించకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం మరి యు సంబంధిత శాఖలు ఈ విషయంలో తగిన చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# కడప అవినీతి మేయర్ పై మున్సిపల్ శాఖ అనర్హత వేటు నిర్ణయం హర్షనీయం

## తెలుగుదేశం నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**కడప, మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక సంస్థ మేయర్ సురేష్ బాబుపై రాష్ట్ర మున్సిపల్ శాఖ అనర్హత వేటు నిర్ణయంతో మేయర్ అక్రమ అరాచకాల నుంచి కడప నగరపాలక సంస్థకు విముక్తి కలిగిందని తెలుగుదేశం పార్టీ నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. చట్టం దృష్టిలో అందరూ సమానమే అని మరో మారు నిరూపించిన మున్సిపల్ శాఖకు కూటమి ప్రభుత్వం తరుపున కడప నగర నియోజకవర్గ ప్రజానీకంగా అభినందనలు తెలియజేస్తు న్నామన్నారు. కడపలో వైసిపి నాయకులు కార్పోరేషన్ తమచేతిలో ఉందని ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లు ప్రజల సొమ్మును ఇష్టానుసారంగా దోచుకున్నారన్నారు. కానీ నేడు చట్టం దృష్టిలో దోషిగా మిగిలిన ఈ మేయర్ మాజీ మేయర్ అయిపోయాడన్నారు. కూటమి ప్రభుత్వంలో అవినీతి అరాచకాలకు తావు ఉండదని అవినీ తికి పాల్పడితే ఎంతటి వారినైనా శిక్షించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

# మద్యం అనర్థాలపై విస్తృతంగా అవగాహన

## జిల్లా స్థాయి కేర్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** మద్యం తాగడం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా శ్రీధర్ చెరుకూరి ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో కేర్ (కమిటీ ఫర్ ఆల్కహాల్ అవేర్నెస్ అండ్ రెస్పాన్సివ్ ఎడ్యుకేషన్)కార్యక్రమం పై జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...ఆల్కహాల్ వినియోగం వలన కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో కేర్ కమిటీ ఏర్పాటయిందన్నారు.ప్రతి మద్యపాన వినియోగదారునికి వాటి వలన కలిగే అనారోగ్య సమస్యలను తెలియజేసే విధంగా మద్యం షాపుల్లో పంఫ్లేట్లు అందజేయాలని అధికారులకు సూచించారు. బాధ్యతాయుతమైన మద్యపాన వినియోగంపై అవగాహన సదస్సులు, చర్చా గోష్టులు,మాబ్బు, ప్రదర్శనలు, మద్యపానం లేని జీవిత ప్రయోజనాలను తెలిపే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆల్కహాల్ సంబంధిత చట్టాల గురించి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని అన్ని డిపార్ట్మెంట్ల సమన్వయంతో మద్యపాన వినియోగంపై అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. మైనర్లకు మద్యం విక్రయిస్తే మద్యం షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్పత్రులలో ఆల్కహాల్ సంబంధిత ఆరోగ్య సమస్యలపై జిల్లా ఆరోగ్యశాఖ అవగాహన సెమినార్లు నిర్వహించాలన్నారు. డి అడిక్షన్ కేంద్రాల ద్వారా కౌన్సిలింగ్ తో పాటు వారిలో మార్పు తేవాలన్నారు.పాఠశాల కళాశాలల్లో ఆల్కహాల్ వ్యతిరేక అవగాహన తరగతులు నిర్వహించాలన్నారు. యువతలో ఆల్కహాల్ దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. వెనుకబడిన వర్గాల్లో మద్యపాన వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు యువత లో నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం పెంపొందించే విధంగా కృషి చేయాలన్నారు.

**గ్రామాలలో అవగాహన సదస్సులు...**

ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ... గ్రామాలు, పట్టణాలలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మద్యపాన వినియోగం వల్ల కలిగే అనారోగ్య, సామాజిక, ఆర్థిక దుష్ప్ర భావాలను వివరించాలని అన్నారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. ఈ కార్యక్రమాన్ని మొక్కుబడిగా కాకుండా కమిట్మెంట్‌తో అధికారులు పనిచేయాలన్నారు.గ్రామాల్లో బెల్ట్ షాపులపై గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యంగా యువతలో మద్యపాన వినియోగంపై కలిగే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, కేర్ కమిటీ సభ్యుల సూచించిన సలహాలు తీసుకొని మద్యపాన వినియోగంపై గట్టి చర్యలు చేపడతామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్, డిఇఓ శంషుద్దీన్, జిల్లా విద్యా ఆరోగ్యశాఖ అధికారి నాగరాజు, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ డా.హిమాదేవి, సూపరింటెంట్ ఆఫ్ సైక్రియాటిస్ట్ డా.వెంకట రాముడు,జనరల్ హాస్పిటల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ జమున, మనబంధు ఫౌండేషన్ శివారెడ్డి, పాల్గొన్నారు

# ప్రైవేటు స్కూళ్లలో ఉచిత విద్యపై స్పందించని అధికారులు

## విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి
## ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు జగన్



**రాజు పాళెం, మేజర్‌న్యూస్:** ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్యపై మండల విద్యాశాఖ అధికారులు స్పందించడం లేదని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ అన్నారు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు బలహీన వర్గాలకు చెందిన చిన్నారులను ఒకటవ తరగతి నుంచి ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్యాభ్యాసానికి ప్రభుత్వం 25 శాతం ఉచిత సీట్లను అందించా లని ఉత్తర్వులు జారీ చేసిన మండల విద్యాశాఖ అధికారులు స్పందించలేదన్నారు ఈ సమాచారాన్ని బలహీనవర్గాల ప్రజలలోకి తీసుకుపోలేదు అన్నారు ఎక్కడే గాని మండలంలో ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్య కు దరఖాస్తు చేసుకోమని తెలియజేయ లేదన్నారు ఇంతవరకు ప్రైవేటు పాఠశాలల్లోఉచిత విద్యపై స్పందించని రాజుపాళెం మండల విద్యాశాఖ అధికారులపై జిల్లా విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.